ఆంధ్రప్రభ మంగళవారం 8, మార్చి 2011

# గ్రామీణ నీటి సరఫరాపై ప్రజలకు అవగాహన

జూలపల్లి, మార్చి 7 (కెఎన్ఎన్) స్వజల ధార గ్రామీణ రక్షిత మంచినీటి పథకంపై సోమవారం మండలంలోని వడ్కాపూర్, కాచాపూర్ గ్రామాల్లో గ్రామ ప్రజలకు ఆ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు తాగునీటి నిర్వాహణ సంరక్షణపై వారే పూర్తి బాధ్యతలు చేపట్టాలని అధికారులు కోరారు. మంచినీటి సరఫరా చేయడంలో గ్రామపంచాయితీక త్రాగునీటి పన్నులను చెల్లించి పంచాయితీ పాలకవర్గానికి సహకరించాలన్నారు. అలాగే గ్రామాల్లోని ప్రజలు మరుగుదొడ్ల వాడకంపై అవగాహన లేకపోవడం పట్ల బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమి వల్ల ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని, గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబం ముందుకు వచ్చి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రమేష్, శ్రీనివాస్, అనూషా, శిరీషలతోపాటు పలువురు ప్రభుత్వ ఆర్గనైజర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లచ్చయ్య, తుంగపిండి నాగరాజు, మొదుంపలి స్వామి, సాయంపేట నర్సయ్య, మొగురం అర్జునలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు